## తిమ్మరాయినీ పహాడ్ గ్రామములో కుక్కల స్వైరవిహారం

**- కుక్కల నుండి రక్షించాలని గ్రామస్తుల వేడుకోలు**



**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై24:** మండల కేంద్రంలో ని తిమ్మరాయి నిపహాడ్ గ్రామంలో కుక్కలు గుంపు లు గుంపులు గా రాత్రి పగలు తేడా లేకుండా రోడ్లపై స్వైర విహారంచేస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. కాలనిలో. తండాలో చిన్నపిల్లలు చాలామంది వుండటం వలన తల్లి దండ్రులు పొలం పనుల కువెళ్ళడాని కి ఆలోచిస్తున్నారు.కిరాణంకి సంబంధించి చిల్లర సామాన్ల కొరకు రోడ్‌కి వెళ్ళాలంటే అవి వెంటపడి తరు ముతున్నాయ ని కుక్కలని చూస్తే భయంగా ఉంటుందని ఎప్పుడు ఎలా మీద దాడి చేస్తాయోనని ప్రజలుబంబేలెత్తి పోతు న్నారు ఇప్పటికైనా గ్రామ పం చాయతీ అధికారులు సకాలంలో స్పందిస్తే ఎలాంటి అనర్థం జరగదని అలాగే వాటిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు

**- విద్యుత్ తీగలను సరిచేసి ప్రమాదాన్ని నివారించాలి**

**- మాదారపు కేశవులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు**



**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై24:** మండల కేంద్రంలో నిలింగగిరిగ్రామం లో ఎస్సీ కాలనీ లోపర్యటించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాదారపుకేశవులు విద్యుత్తు తీగ లు ప్రమాదకరంగా ఉంది అని విద్యు త్ వైర్ కిందికి వేలాడుతుందని వర్షా కాలంలో అది ప్రమాద కరంగా మారే టువంటి అవకాశం ఉందని విద్యుత్ ఘాతం జరిగితే నష్టం అధికంగా ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాదారపు కేశవులు తెలియజేయడం జరిగింది. అలాగే వర్షాకాలం అధికంగావిద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి విద్యుత్తు అధికారులు త్వరగా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## నూతన ఎస్సైని కలిసిన దాసరి ప్రకాష్




**తొలి అక్షరం/ నెల్లికుదురు, జూలై24:**నెల్లికుదురు మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిర్ర రమేష్ బాబును మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసరి ప్రకాష్ కలిసిన బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## సొంత ఖర్చులతో రెండు రోడ్లు చదను

**- రామకృష్ణను అభినందిస్తున్న గ్రామస్తులు**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై24:** నర్సింహులపేట మేజర్ గ్రామంలో ఏళ్ల తరబడి మరమ్మత్తులకు నోచుకోక వర్షాలు పడినప్పుడల్లా పలు కాలనీలో బురదమయంగా మారుతున్నాయి. దీనిని గమనించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కదుదుల రామకృష్ణ తన సొంత ఖర్చులతో రెండు కాలనీ రోడ్లు, మరియు ఇటీవల విద్యుత్ స్తంభం విరగగా తన సొంత ఖర్చులతో విద్యుత్ స్తంభాన్ని నెలకొల్పి గ్రామంలో శభాష్ అనిపించుకున్నారు. దీం తో గ్రామస్తులు కాలనీవాసులు ఆయనను అభినందిస్తున్నారు.



# వరంగల్ క్లబ్లో షటల్ బాడ్మింటన్ వేడుక






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై24:**వరంగల్ జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ (డబ్ల్యూడిబిఏ) ఆధ్వర్యములో పదిహేడు సంవత్సరాల వయస్సు లోని వారిని విజేతగా నిర్ణయించే బాధ్యతాయుతమైన పోటీలను నిర్వహించే కార్యక్రమాన్ని డాక్టర్.రమేష్ కుమార్ అద్యక్షతలో రమేష్ రెడ్డి సెక్రటరీ కోశాధికారి నాగ కిషన్, ఉపాధ్యక్షులు నిమ్మ మోహన్ తీసుకొని రంగరంగ వైభవంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ క్రీడాకారుడు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ క్రీడాకారుడు శ్రీ నందగోపాల్ కిడింబి, వరంగల్ క్లబ్ సెక్రటరీ శ్రీ. యం. రవీందర్ రెడ్డి, మాజీ అంతర్ జాతీయ క్రీడాకారుడు జెబిఎస్ విద్యాధర్ పాల్గొన్నారు. స్వాగాతోపన్యాసములో జితేందర్ రెడ్డి ఆసీఫ్ మాట్లాడుతూ... తనకు క్రీడ పట్ల ఉన్న మక్కువతో తనకు ఇచ్చిన బాధ్యతలను చేపట్టి రాబోయే తరాన్ని ప్రోత్సహించే కార్యక్రమం చేపట్టామని తెలుపుతూ, యువకులందరిని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడమే కాక, అందరం కలసి పనిచేయాలని అన్నారు. అధ్యక్షులు రమేష్ కుమార్ మాట్లాడుతూ తమ వ్యవస్థలోని ప్రతిఒక్కరు పని చేయడం వల్ల ప్రతి కార్యక్రమాన్ని ముందుకు విజయవంతంగా నిర్వహించడం జరుగుతున్నదని తెలుపుతూ పాల్గొన్న ఒక క్రీడాకారుడు చేతన్ శౌర్య ఆడిన తీరుపట్ల ఆకర్షితుడై 5,000బహుమానం ప్రకటించడం వారికి సంస్థ పట్ల ఉన్న బాధ్యత తెలియజేసింది.ఈ సందర్భములో కార్యదర్శి రమేష్ రెడ్డి, కోశాధికారి నాగ కిషన్, అంపైర్లు, పనిచేసిన ప్రతి ఒక్కరిని ప్రశంశించారు.ముఖ్య అతిథి శ్రీ. నందగోపాల్ మాట్లాడుతూ..క్రీడాకారులను ఉద్దేశించి మంచి క్రీడాకారానికి క్రమశిక్షణ చాలా ముఖ్యమైనదని, గెలుపు ఓటమిలు సహజమని. ఒకవేళ గెలవలేకపొతే నిరుత్సహపడకుండా కష్టపడాలని హితువు పలికారు. కార్యదర్శి రమేష్ రెడ్డి మాట్లాడుతూ...ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి వెన్నంటి ఉన్న దాతలు, వారి ప్రోత్సహమే అని తెలుపుతూ దాతలు వరంగల్ క్లబ్, రాజకుమార్ అగర్వాల్, బజ్జూరి వైకుంఠం, సంతోష్ రెడ్డి,ఎస్ఆర్ కాలేజ్, తదితర దాతలందరిని ప్రతీకతో గౌరవిస్తూ కృత్ఞతలు తెలియచేసారు. పాల్గొనే క్రీడాకారులందరిని ఉద్దేశించి సంయమనం పాటించాలని కోరారు. హాజరైన ప్రముఖులలో విశ్రాంత ఏడీడీఎల్ ఎస్పీ సంజీవ రావు,రోటరీ క్లబ్, వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు కుమార స్వామి,డా.వెంకట్, చిల్బూరి రాజేందర్,రజినీకాంత్ గౌడ్,నారాయణ, పింగళి వెంకటేశ్వర రావు,క్లబ్ కార్యవర్గ సభ్యులు రాజేష్ నాయక్, మోహన్ రెడ్డి ఉన్నారు.

## గొల్లకురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ కై బడ్జెట్ కేటాయించాలి

**- మూగజీవాలకు సరిపడు మందులను ఉచితంగా అందించాలి**

**- జిఎంపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్**

**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై24:** అసెంబ్లీ సమావేశాలలో గొల్లకురు మల కు గొర్రెల పంపిణీలో భాగంగా నగదు బదిలీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిం దని దానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయించి గొల్లకురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా నగదు బదిలీ చేయాలని,మూగజీవాలకు సరిపడా బడ్జెట్ కేటాయించి ఉచితంగా మం దులు అందించాలని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం.జి ఎం పి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రభుత్వాన్నికోరారు.చెన్నారావుపేట మండల కేంద్రం నుండి పత్రికా ప్రకటన ద్వారా జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ,2017 జూన్ 20వ తేదీన గత ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది,ఇప్పటి వరకు సుమారు 4లక్షల మంది గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ జరిగింది,ఇంకా 3,37,816 మందికి గొల్ల కురుమలకు గొర్రెలు రావాల్సి ఉంది,మొత్తం స్కీం మీద సమగ్ర విచారణ చేపట్టాలి.బాధ్యులైన వారందరిపై చర్యలు తీసుకోవాలి, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 వేల మంది ఒక్కొక్కరు రూ.43,750 ల చొప్పున డిడిలు తీసి రెండేండ్లుగా గొర్రెల కోసం ఎదురు చూస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కూడా అసెంబ్లీ ఎన్నిక ల మేనిఫెస్టో లో 3నెలల్లో అందరికీ గొర్రెలిస్తామని వాగ్దానం చేసింది.కానీ ఇప్పటికీ అతీగతీ లేదు.గతం లో వలె అవినీతి అక్రమాలకు తావులేకుండా యూనిట్ మొత్తం నగదు బదిలీ ద్వారా పథకాన్ని అమలు చేయాలి.డిడిలు వాపస్ ప్రక్రియ నిలిపివేయాలి.రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలి,వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## పల్లెదవఖాన కిటికీల అద్దాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత**

**- కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి బాష్మియా,పరికి మధుకర్**






**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై24:** మండలం కేంద్రంలో ని ఉప్పరపల్లి గ్రామం లో గుర్తు తెలియని వ్యక్తులు పల్లె దావఖాన కిటికీల అద్దాలను ధ్వంసం చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాషమియా,పరికి మధుకర్ అన్నారు.పగిలిన కిటికీ అద్దాలను కలామ్స్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడంలో ప్రతి పౌరుని బాధ్యత ఉండాలని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదని వారు అన్నారు,గ్రామంలో ఆకతాయిలు ఎక్కువయ్యారని,వారు అన్నారు. ఉప్పరపల్లి గ్రామం పై పోలీస్ వారి చొరవ(నిఘ) మరింత ఉండాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ అడ్వైజర్ ఉడుగల రాజు,ఉపాధ్యక్షులు పోగుల అశోక్,గుల్లపల్లి స్వామి, కుక్కల రాజు,రెడ్డబోయిన ఓదేలు తదితరులు ఉన్నారు.

## మండల కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై24:**నర్సింహులపేట నూతన పంచాయతీ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని అన్నారు. అన్ని వర్గాల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.ఏమైనా సమస్యలు ఉంటే గ్రామపంచాయతీకి వచ్చి ఫిర్యాదులు చేయాలని ఆయన కోరారు.

## నూతన ఎంపీడీవోగా కె.మాధవి బాధ్యతలు స్వీకరణ





**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై24:**నర్సింహులపేట పేటనూతన ఎంపీడీవో గా కే మాధవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాసరావు కొత్తగూడెం బదిలీ కాగా నూతనంగా ఎంపీడీవో కే.మాధవి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కు మండలంలోని 22 గ్రామపంచాయితీల కార్యదర్శిలు పుష్పగుచ్ఛం శాల్వతో అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని, అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ సిహెచ్ నర్సింగ రావు, ఎంపీడీవో కిన్నెర యాదయ్య,పంచాయతీ కార్యదర్శులు శివప్రసాద్,వెంకటేశ్వర్లు,అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తొలి అక్షరం స్టేట్ బ్యూరో సాంబ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడికి సన్మానం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై24:**మహబూబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పంతం సురేందర్ ని తొర్రూర్ లోని విశ్రాంతి భవనంలో తొలి అక్షరం స్టేట్ బ్యూరో సాంబ,తొర్రూర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో పంతం సురేందర్ నీ బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తొలి అక్షరం స్టేట్ బ్యూరో సాంబ,పంతం సురేందర్ మాట్లాడుతూ... వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా అక్రిడేషన్ కార్డ్స్,హెల్త్ కార్డ్ లు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వారి పిల్లలకు విద్య ఈ పథకాల పైన ప్రభుత్వంతో చర్చించి వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గాదె కృష్ణ,బషీర్ బషీర్,దిలీప్,ఉమేష్,మనోరు స్వామి,ఎన్.శ్రీనివాస్, శివ,డి.యాకయ్య నవీన్,వెంకటేశ్వర్లు,మంగళపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండండి: జిల్లా వైద్యాధికారి శ్రీరామ్



**తొలి అక్షరం/పాపన్న పేట,జూలై24:** డెంగ్యూ, మలేరియా ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి శ్రీరాం పేర్కొన్నారు.బుధవారం ఆయన పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావున దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉందన్నారు.దోమల వల్ల వచ్చే వ్యాధులు ప్రబల కుండా వర్షపు నీరు నిల్వ ఉండే చోట ఆయిల్ బాల్స్ వేయాలన్నారు.డెంగ్యూ, మలేరియాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాలు కురుస్తున్నందున, ప్రజలు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు.పలు రికార్డులు పరిశీలించారు.వైద్యాధికారి హరిప్రసాద్, సీహెచ్ వో చందర్, తదితరులున్నారు.

# ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద దీక్ష చేద్దామని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ప్రపోజల్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై24:**అసెంబ్లీలో కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రి కేటీఆర్‌ల మధ్య మాటల యుద్ధం జరిగింది.తొలుత రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఢిల్లీలో పోరాడదామని కేటీఆర్ పిలుపునిచ్చారు.అందరం వెళ్లి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేద్దామన్నారు. ఏకతాటిపైకి వచ్చి పోరాడదామని కేటీఆర్ అన్నారు. కేంద్ర మంత్రులు నిధులు తెస్తారో.రాజీనామా చేస్తారో తేల్చుకోవాలని తెలిపారు.ఈ మాటలకు సీఎం రేవంత్ రెడ్డి బదులిస్తూ.. ఢిల్లీలో దీక్ష చేసేందుకు ప్రతిపక్ష నేత కేసీఆర్ రావాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ వస్తే ఢిల్లీలో దీక్ష చేసేందుకు తాను సిద్ధమన్నారు. కేసీఆర్ వస్తే జంతర్ మంతర్ వద్ద తానూ దీక్షలో కూర్చుంటా అన్నారు.రాష్ట్రానికి నిధులు కోసమైనా కేసీఆర్ దీక్షకు ముందుకు రావాలని సీఎం రేవంత్ కోరారు.పాలక పక్ష నేతగా తాను వస్తా అని ప్రతిపక్ష నేతగా కేసీఆర్ రావాలని రేవంత్ అన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం దేనికైనా తాను సిద్ధమన్నారు.సచ్చుడో తెలంగాణకు నిధులు తెచ్చుకునుడో జరగాలన్నారు.

# ఇంటిలిజెన్స్ ఎస్సైగా ప్రమోషన్ పొందిన నరసింహారెడ్డి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై24:** తిరుమలాయపాలెం మండలం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగ బాధ్యతల లో ప్రజలతో మమేకమై ప్రజల మండల ప్రజల మన్ననలు పొందిన హెడ్ కానిస్టేబుల్ నరసింహారెడ్డి కొంతకాలం పాటు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూనే ఇంటిలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న నరసింహారెడ్డి కి ఏ ఎస్సై ప్రమోషన్ పొందటంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

**- నూతన జాతీయ విద్యావిధానం 2020కీ వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి - ఖాళీగా ఉన్న అధ్యాపక, అద్యాపకేతర పోస్టులను భర్తీ చేయాలి - డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వినర్ కామగోని శ్రావణ్**



**తొలి అక్షరం/కేసముద్రం,జూలై24:** రేపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు ప్రెస్ నోట్ విడుదల చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేస్తూ, ఖాళీగా ఉన్న అధ్యాపక అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేయాలని, అలాగే జాతీయ నూతన విద్యా విధానం 2020ని రాష్ట్రంలో ప్రవేశపెట్టబొమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలను నిర్మించాలన్నారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలు పాలించిన కెసిఆర్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తి నిర్లక్ష్యం చేసిందని ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన మాదిరిగా కాకుండా ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల పైబడిన స్కాలర్షిప్, ఫీ రీయంబర్స్మెంట్ లను విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.


# నూతన ఎస్సైకి కాంగ్రెస్ నేతలు అభినందనల వెల్లువ



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై24:** ఇటీవల నూతనంగా విధుల్లో చేరిన నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు కు మండల కాంగ్రెస్ పార్టీ నేతలు అభినందనలు వేలుబుచ్చారు.ఎస్సై రమేష్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసిన పుష్పగుచ్చాలు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించారు. అభినందనలను తెల్పిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,వైస్ ఎంపీపీ జేల్ల వెంకటేష్,జిల్లా పార్టీ సీనియర్ నాయకులు రాస వెంకట్ రెడ్డి,పులి రామచంద్రు,గుండ్రపెల్లి వెంకన్న,తూల్ల నరేందర్,గుగ్లోత్ భాస్కర్ నాయక్,అశోక్ నాయక్, వీరన్న నాయక్,రేఖ అశోక్ పెరుమాండ్ల మల్లేశం, మురళి,అశోక్,వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డును మాయం చేసిన అధికారులు ఎవరు?

**- కబ్జా కొరల్లో అర్పణపల్లి ఊరు చెరువు - పూర్వ కాలం నుండి ఉన్న గ్రామ పంచాయతీ - మెటల్ రోడ్డును దారి మల్లించి చెరువు శిఖంలో బిటి రోడ్డు నిర్మించిన అధికారులు - పట్టించుకోని రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు - ప్రముఖ గ్రానైట్ సంస్థ కనుసైగల్లో ఈ మెటల్ రోడ్డు దారి మళ్లించారని ఆరోపణలు**




**తొలి అక్షరం/కేసముద్రం,జూలై24:** కేసముద్రం మండలంలోని అర్పణపల్లి గ్రామం లో సర్వే నంబర్ 4లో 74 ఎకరాల విస్తీర్ణంలో వందల ఏళ్ల నాటి అర్పణపల్లి ఊరు చెరువు నేడు కబ్జా కోరల్లో చిక్కుకొనిమొత్తం ఖాళీ అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు, గ్రామానికి సాగునీరు, పశు పక్షాదులకు త్రాగు నీరు అందిస్తూ, మత్స్య సంపద పెంచుతూ భూగర్భ జలాలను అడుగుంటకుండా కాపాడే చెరువును పూర్వ కాలం నుండి గ్రామ పంచాయతీ మెటల్ రోడ్డు ను (ప్రముఖ గ్రానైట్ క్వారీ ఆ క్వారీ ఆఫీస్ మధ్యలో నుండి వెళ్లిన మెటల్ రోడ్డు ను)దర్జాగా దారి కబ్జా చేసి ఊర చెరువు శిఖంలో ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్టిఎల్), భాపర్ జోన్ పరిధిలోకి దారి మల్లించి ఐటీడీఏ అధికారులు బిటి రోడ్డు వేశారు. ప్రముఖ గ్రానైట్ సంస్థ పూర్వ కాలం నుండి ఉన్న గ్రామ పంచాయతీ మెటల్ రోడ్డు ను కబ్జా చేసి దారి మల్లించారాని గ్రామ స్థులు ఆరోపిస్తు న్నారు, ఈ మెటల్ రోడ్డు లక్షల కోట్ల విలువైన గ్రానైట్ ఉందని సమాచారం ఈ యొక్క



మెటల్ రోడ్డు దారి అర్పణపల్లి, రాజన్ పల్లి గ్రామల గ్రామ పంచాయతీ ల అక్రమ తీర్మాణాలు తీసుకోని నిబంధనలకు విరుద్ధంగా రెవిన్యూ అధికారులు ఎన్ ఓ సి ని జారీ చేశారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. పలుమార్లు రెవిన్యూ, ఇరిగేశన్ అధికారులకు విన్నవించిన ఫలితం లేదని అధికారులు కూడా కబ్జా దారులకే వత్తాసు పలుకుతూ నిర్లక్ష్య వైఖరిలో మాట్లాడుతున్నారని గ్రామ ప్రజలు, రైతులు వాపోతున్నారు, సాధారణంగా రైతులు చెరువు శిఖంలో సాగు చేసుకుంటే అధికారులు వెంటనే రంగంలోకి దిగి చర్యలు తీసుకుంటారు, కానీ చెరువు శిఖరం ఎఫ్ టి ఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) బఫర్ జోన్ పరిధిలో కబ్జా కు గురి అవుతున్న అధికారులు చోద్యం చేస్తూ ఉండిపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అర్పణపల్లి ఊర చెరువు శిఖంలో లో అక్రమాల పై సమగ్ర విచారణ జరిపి చెరువు హద్దు రాళ్లను పాతి కబ్జా చేసిన వారి పై శాఖ పరమైన చర్యలు హే తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.అదే విధంగా పూర్వ కాలం నుండి ఉన్న గ్రామ పంచాయతీ మెటల్ రోడ్డు పై రాకపోకలు కొనసాగాలని గ్రామ ప్రజలు రైతులు కోరుతున్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలి

**- పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై24:** తిరుమలాయపాలెం మండలంలో రైతులందరికీ పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ సీడ్స్ నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుల మందులు అందజేయాలని పెస్టిసైడ్స్ ఫెర్టిలైజర్స్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నాగేంద్రబాబు పేర్కొన్నారు.బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మండలం పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ..రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు విక్రయించాలని ఆయన కోరారు.తిరుమలాయపాలెం మండలం పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ముండల అధ్యక్షులుగా చల్లా వెంకటేశ్వర్లు జిల్లా ఈసీ మెంబర్ గా వీరేశం జాయింట్ సెక్రటరీగా షేక్ షరీఫ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా నాయకులు నాగేంద్రబాబు, రామడుగు మనోహర్ చౌదరి,బోడెపూడి నాగేశ్వరరావు,గొర్రెపాటి మోహన్ రావు,లక్ష్మారెడ్డి, హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు చేస్తున్న త్యాగం వెలకట్టలేనిది

**- కార్యకర్తల కష్టం,శ్రమతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది - కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది - ఇనుగుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై24:** కార్యకర్తల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కార్యకర్తల కష్టం,త్యాగం వెలకట్టలేనిదని ఇనుగుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు. మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ.. బడుగు,బలహీన వర్గాల రాజకీయ చైతన్యం కోసం కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా నిలుస్తుందని.ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తట్టుకొని ఆస్తుల్ని,అప్పుల్ని సైతం పోగొట్టుకొని పార్టీ కోసం కార్యకర్తలు పడుతున్న కష్టం, చేస్తున్న త్యాగం వెలకట్టలేనిదని ఏ స్వార్థం లేకుండా పార్టీ చేపట్టిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసే త్యాగదనులు కార్యకర్తలు అని కార్యకర్తల కష్టం,శ్రమతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కార్యకర్తల క్షేమం, సంక్షేమం కోసం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.కార్యకర్తలకు ఏ కష్టం,ఏ సమస్య వచ్చినా వెంటనే మహబూబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఇనుగుర్తి మండల సమాచారం అందించి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు.

# సేవలాల్ సేన ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా గూగులోత్ రాజ్ కుమార్ నియామకం

**తొలి అక్షరం/ఖమ్మం, జూలై 24:**ఖమ్మం జిల్లాలో ఇటీవలె జరిగిన సేవాలాల్ సేన జిల్లా సదస్సులో ఉపాధ్యక్షులుగా గూగులోత్ రాజ్ కుమార్ ను నియమిస్తూ నియమక పత్రాన్ని జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ , సేవాలాల్ సేన రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, సేవలాల్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్ కుల చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు.హెచ్ సురేష్ నాయక్ , పృధ్వి నాయక్ , బద్రు నాయక్ , రాజు నాయక్ , సుశీల భాయ్ , కిషన్ నెహ్రూ నాయక్‌లు నూతన ఉపాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.




# మత్స్యశాఖ ఏడి రాజా నరసింహను ఘనంగా సన్మానించిన వారా వెంకటేశ్వరరావు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై24:** ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారులను బదిలీ చేయగా జిల్లా మత్స్య శాఖ ఏడిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాజనర్సిమను మన ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు వారా వెంకటేశ్వరావు తన చాంబర్లో ఘనంగా పుష్పగుచ్చం ఇచ్చి సాల్వతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారా వెంకటేశ్వరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులకు రాయితీలపై ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తుందని మత్స్య శాఖ అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు గత ప్రభుత్వం మత్స్యకారులకు చెరువులో మృతి చెందితే ఇన్సూరెన్స్ బీమా వర్తించేది కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బట్టి మత్స్యశాఖ సంఘ సభ్యుడు ఎలాంటి ప్రమాదం జరిగినా రోడ్ యాక్సిడెంట్ కానీ విద్యుత్ ప్రమాదంగానే పిడుగుపాటుకు గాని చెరువులో పడి కానీ ఎలా మృతి చెందిన ఆయనకు ప్రమాద బీమా వర్తింపజేసేలా చర్యలు తీసుకున్నారు దీనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ముదిరాజ్ సంఘం తరఫున ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మత్స్యశాఖ ఏడికి ఒక విన్నపం సూచించారు 100 ఎకరాలు చెరువులు సొసైటీకి నోచుకోకుండా ఉన్నాయని వెంటనే గ్రామాల వారీగా చెరువు విస్తీర్ణాన్ని బట్టి సొసైటీలను ఏర్పాటు చేయాలని కోరారు వెంటనే నీటి సంఘం ఎన్నికలు జరిగే విధంగా చూడాలని కోరారు.ఈ విషయాలపై ఏడి రాజా నరసింహ సానుకూలంగా స్పందించారని తెలిపారు.